క్లుప్తంగా

వైద్య శిబిరం



మక్తల్: పట్టణంలోని మున్సిపల్ కార్యాలయంలో పని చేస్తున్న కార్మికులకు శుక్రవారం మక్తల్ ఏపీజీవీబీ ఆధ్వర్యంలో వైద్య శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా దాదాపు 50 మందికి చికిత్స చేశారు. అవసరమైన వారికి ఉచితంగా మందులు అందజేశారు. క్యాంపులో డీఎంహెచ్ఓ డాక్టర్ సౌభాగ్యలక్ష్మి, డాక్టర్ వీరోజీ, కమిషనర్ బోగేశ్వర్, శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.

ఒకేషనల్ కోర్సులతో మెరుగైన ఉపాధి



కోస్గి: విద్యార్థులు ఒకేషనల్ కోర్సులు చదవడం వల్ల మెరుగైన ఉపాధి పొందొచ్చని స్థానిక ప్రభుత్వ ఉన్నత పాఠశాల ఒకేషనల్ ట్రెయినర్ శివప్రసాద్ సూచించారు. ఈ మేరకు శుక్రవారం ఒకేషనల్ కోర్సులో భాగంగా విద్యార్థులకు హకీంపేటలోని గ్రామీణ వికాస్ బ్యాంక్‌ను ప్రత్యక్షంగా సందర్శించి, అవగాహన కల్పించారు. బ్యాంకుల ద్వారా ప్రజలకు అందుతున్న సేవలు, రుణాలు, ఖాతాల నిర్వహణ, ఇతర సేవలను బ్యాంకు ఫీల్డ్ ఆఫీసర్ శ్రీధర్‌రెడ్డి, నగదు జమ, విత్‌డ్రా, ఇతర లావాదేవీలను క్యాషియర్ సరిత, బ్యాంకు సేవల గురించి మేనేజర్ హరీష్ వివరించారు.

సమాచార హక్కు చట్టం పోస్టర్ విడుదల



కోస్గి: జిల్లా కేంద్రంలో ఈ నెల 30న నిర్వహించే సమాచార హక్కు చట్టం–2005 అవగాహన సదస్సు పోస్టర్‌ను శుక్రవారం గుండుమాల్ తహసీల్దార్ భాస్కర్‌తో కలిసి ఆ సంఘం నాయకులు విడుదల చేశారు. ఈ మేరకు తహసీల్దార్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన నాయకులు సంద కృష్ణ, వెంకటప్ప, మురళి, ఆంజనేయులు పాల్గొన్నారు. సమాచార హక్కు చట్టం పరిరక్షణ సమితి ఆధ్వర్యంలో నిర్వహించే సదస్సుకు అధిక సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని కోరారు.

మద్దూరు: జిల్లా కేంద్రంలో సమాచార హక్కు చట్టం పరిరక్షణ కమిటీ ఆధ్వర్యంలో ఈ నెల 30న నిర్వహించే సమాచార హక్కు చట్టంపై అవగాహన సదస్సు కరపత్రాన్ని శుక్రవారం కొత్తపల్లి తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ అనిల్‌కుమార్ విడుదల చేశారు. కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు వెంకటేష్, వెంకటప్ప, మురళి, కృష్ణ పాల్గొన్నారు.

షూటింగ్ బాల్ దినోత్సవం



మక్తల్: షూటింగ్ బాల్ దినోత్సవాన్ని పురస్కరించుకొని పట్టణంలోని మినీ స్టేడియంలో శుక్రవారం నారాయణపేట జిల్లా షూటింగ్ బాల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో విశ్రాంత పీఈటీ గోపాలం నేతృత్వంలో విద్యార్థులతో ర్యాలీ నిర్వహించారు. అంతకు ముందు సీఐ చంద్రశేఖర్ జెండా ఊపి ర్యాలీని ప్రారంభించారు. కార్యక్రమలలో మక్తల్ లయన్స్ క్లబ్ అధ్యక్షుడు డీవీ చారి, పీఈటీలు అంబ్రేస్, దామోదర్, క్రీడాకారులు తదితరులు పాల్గొన్నారు.

క్రీడాకారులకు దుస్తుల పంపిణీ



ఊట్కూరు: స్థానిక బాలుర ఉన్నత పాఠశాలలో శుక్రవారం 35 మంది క్రీడాకారులకు రిటైర్డ్ గెజిటెడ్ హెడ్‌మాస్టర్ రమేష్‌శెట్టి దుస్తులు అందించారు. ఈ సందర్భంగా పాఠశాల సిబ్బంది ఆయనను శాలువాతో సన్మానించారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయురాలు కుసుమ, లయన్స్‌క్లబ్ సభ్యుడు ఎల్కోటి జనార్దన్‌రెడ్డి, పీఈటీ సాయినాథ్ తదితరులు పాల్గొన్నారు.

వ్యక్తిగత పరిశుభ్రతతో ఆరోగ్యం



ధన్వాడలో ర్యాలీ నిర్వహిస్తున్న విద్యార్థులు, పంచాయతీ సిబ్బంది



వద్వాట్‌లో ప్రతిజ్ఞ చేస్తున్న సిబ్బంది



ఖాన్‌దొడ్డి పాఠశాలలో మానవహారం

మాగనూర్: ప్రతి ఒక్కరూ వ్యక్తిగత పరిశుభ్రతతో పాటు పరిసరాల శుభ్రత పాటించాలని అంగన్‌వాడీ టీచర్ శివకుమారి సూచించారు. శుక్రవారం మండలంలోని వద్వాట్ అంగన్‌వాడీ సెంటర్ 3, వైద్య సిబ్బంది ఆధ్వర్యంలో పాఠశాల, అంగన్‌వాడీ విద్యార్థులకు హ్యాండ్ వాష్, వ్యక్తిగత పరిశుభ్రతపై అవగహన కల్పించారు. చిన్నారులు, విద్యార్థులు ఆటలు ఆడుకున్న తర్వాత, తినే ముందు తప్పకుండా చేతులు కడుక్కోవాలని సూచించారు. అనంతరం విద్యార్థులతో కలిసి ప్రతిజ్ఞ నిర్వహించారు.

ధన్వాడ: స్వచ్ఛత సంస్కార్, స్వచ్ఛతహీ సేవపై శుక్రవారం మండల కేంద్రంలో ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రతి ఒక్కరూ వ్యక్తిగత పరిశుభ్రత పాటించాలని సూచించారు.

విద్యార్థులతో మానవహారం

కృష్ణా: మండలంలోని ఖాన్‌దొడ్డి ప్రాథమిక పాఠశాలలో శుక్రవారం ఉపాధ్యాయులు విద్యార్థులతో మానవహారం నిర్వహించి పారిశుద్ధ్యం, పచ్చదనంపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయుడు రాఘవేంద్ర మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ ఇంటి పరిసరాల్లో మొక్కలు నాటాలని, ప్లాస్టిక్ రహిత సమాజం ఏర్పాటుకు కృషి చేయాలని సూచించారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి శివరాజ్, మాజీ సర్పంచ్ జయలక్ష్మి, తిప్పయ్య, వెంకటేష్, తాయప్ప, మహాదేవ్, ఆంజనేయులు, శివాజీ తదితరులు పాల్గొన్నారు.

సమస్యలు పరిష్కరించాలని వినతి



ఎమ్మెల్యే శ్రీహరికి వినతిపత్రం అందజేస్తున్న కాలనీవాసులు

మక్తల్: పట్టణంలో పలు కాలనీల్లో తిష్ఠ వేసిన సమస్యలను పరిష్కరించాలని స్థానికులు శుక్రవారం ఎమ్మెల్యే వాకిటి శ్రీహరికి, కమిషనర్ బోగేశ్వర్ కు వినతిపత్రం అందజేశారు. వెంకటరమణ కాలనీలో ఇళ్ల మధ్య మురుగు నిల్వ ఉండడంతో దుర్వాసన వస్తుందని, డ్రెయినేజీలు లేకపోవడంతో ఇబ్బందులు తలెత్తున్నాయని కాలనీవాసులు వాపోయారు. చిన్నపాటి వర్షం వచ్చినా నీరు ఆగుతుందన్నారు. రోజుల తరబడి మిషన్ భగీరథ నీటి సరఫరాలో అంతరాయం ఏర్పడుతుందని, అధికారులకు చెప్పినా ఫలితం లేదని ఆందోళన వ్యక్తం చేశారు. కార్యక్రమంలో జగన్నాథ్‌రెడ్డి, ప్యాట వెంకటేష్, కుర్వ మల్లేష్, శ్రీధర్, సాయి, రఘు, కుర్వ వెంకటేష్, మోసిన్, పవన్‌కుమార్, సంతోష నర్సింహ, కుర్వ పాండు, వెంకటరమణ తదిరులు పాల్గొన్నారు.

మార్కెట్ కమిటీ చైర్మన్‌కు సన్మానం



నారాయణపేట రూరల్: స్థానిక మార్కెట్ కమిటీ నూతన చైర్మన్గా బాధ్యతలు స్వీకరించిన రాపురం సదాశివరెడ్డిని శుక్రవారం పట్టణంలోని శ్రీహంస వాహిని ఉన్నత పాఠశాలలో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గతంలో వైయస్ రాజశేఖర్‌రెడ్డి ఆశీర్వాదంతో ఎంపీపీగా గెలిచి మండలంలో ఎన్నో అభివృద్ధి పనులు చేపట్టానని, ప్రస్తుతం సీఎం రేవంత్‌రెడ్డి, ఎమ్మెల్యే పర్ణికారెడ్డి, డీసీసీ మాజీ అధ్యక్షుడు కుంభం శివకుమార్‌రెడ్డి మరోసారి ప్రజలకు సేవ చేసే భాగ్యాన్ని కల్పించారన్నారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయుడు రాజేష్కుమార్, బాలాజీ ఎగ్బోటే, గీత, పీఎస్ హెచ్ఎం సుజాత, టీచర్లు సుజాత, తిరుపతి, శ్రీనివాస్, సౌజన్య, నమ్రత, అనిత, భారతి పాల్గొన్నారు.

మున్సిపల్ కార్మికులకు..

నారాయణపేట: మున్సిపల్ శానిటరీ కార్మికులను శుక్రవారం వీహెచ్‌పీ, గణేష్ ఉత్సవ కమిటీ సభ్యులు ఘనంగా సన్మానించారు. గణేష్ ఉత్సవాల్లో మూడు రోజులపాటు, నిద్రాహారాలు మాని పారిశుద్ధ్యం పనులు నిర్వహించి భక్తులకు ఎలాంటి ఇబ్బంది కలుగకుండా విధులు నిర్వర్తించారని కొనియాడారు. వారి సేవలకు గుర్తింపుగా కార్మికులను సన్మానించడం తమ అదృష్టమని సభ్యులు పేర్కొన్నారు. కార్యక్రమంలో రఘురామయ్య గౌడ్, సిద్ధి వెంకట్‌రాములు, మిర్చి వెంకటయ్య, మెలగిరి, శ్రీనివాస్‌రెడ్డి, సత్యనారాయణ, కిరణ్‌డగే తదితరులు పాల్గొన్నారు.

జీఓ 60 ప్రకారం వేతనాలు ఇవ్వాలి



మాట్లాడుతున్న కొండన్న

నారాయణపేట: రాష్ట్రవ్యాప్తంగా వైద్య విధాన పరిషత్ పరిధిలో పనిచేస్తున్న కాంట్రాక్ట్, ఔట్ సోర్సింగ్ శానిటేషన్, పేషెంట్ కేర్, సెక్యూరిటీ, సూపర్‌వైజర్ కార్మికులకు జీఓ నెంబర్ 60 ప్రకారం వేతనాలు ఇవ్వాలని ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి కొండన్న డిమాండ్ చేశారు. శుక్రవారం జిల్లా ఆస్పత్రిలో కార్మికులకు ఐదు నెలల బకాయి వేతన బడ్జెట్ విడుదలపై హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా కొండన్న మాట్లాడుతూ.. ఐదు, ఆరు నెలలకు ఒకసారి వేతనాలు ఇచ్చే సాంప్రదాయానికి స్వస్తి పలికి, ఇస్తున్న అరకొర వేతనాలైనా ప్రతి నెలా చెల్లించాలని డిమాండ్ చేశారు. 7 నెలలుగా బకాయి ఉన్న వేతనాలు విడుదల చేయాలని ఏఐటీయూసీ ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా ఈ నెల ఐదు నుంచి చేస్తున్న ఆందోళనలకు స్పందించిన ప్రభుత్వం నిధులు విడుదల చేసిందమన్నారు. కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షుడు వెంకటేష్, సంతోష్, ప్రవీణ్ కుమార్, లక్ష్మారెడ్డి, మహేశ్వరి, లక్ష్మయ్య, నరసింహగౌడ్, లక్ష్మణ్, అనిత, లక్ష్మి, గోవర్ధన్ మహాదేవి, దయానంద్, కవిత, షఫీ, ప్రకాష్, రాజు, సంపత్ రవి, వెంకట్ రాములు తదితరులు పాల్గొన్నారు.

ఉపాధ్యాయులు సమయపాలన పాటించాలి



మాగనూర్: మండలవ్యాప్తంగా ఉపాధ్యాయులు సమయపాలన పాటించాలని మాగనూర్ మండల ఎంపీడీఓ రహ్మతుద్దీన్ అన్నారు. శుక్రవారం ఆయన మండలంలోని నేరడగం అంగన్‌వాడీ సెంటర్లు, పాఠశాల, నర్సరీలను ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా విద్యార్థులు, చిన్నారులకు అందిస్తున్న పౌష్టికాహారాన్ని పరిశీలించారు. పౌష్టికాహారంలో నాణ్యత కరువైందని అసహనం వ్యక్తం చేశారు. మరోసారి ఇలాంటివి పునరావృతం అయితే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. అనంతరం నర్సరీలను పరిశీలించారు.

ఓటర్ జాబితాపై సమావేశం

మాగనూర్: ఓటర్ జాబితా స్పెషల్ సమ్మర్ రివిజన్ 2025 ప్రత్యేక సమావేశం శుక్రవారం మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయంలో ఇన్‌చార్జ్ తహసీల్దార్ సురేష్‌కుమార్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా బీఎల్‌ఓలకు సంబంధిత కిట్లు పంపిణీ చేశారు. 1 జనవరి 2025 నాటికి 18 ఏళ్లు నిండే యువత ఓటరుగా పేరు నమోదు చేసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో ఆర్ఐ శ్రీశైలం, బిఎల్‌వోలు, కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



పని ఒత్తిడి తగ్గించాలి

మాగనూర్: గ్రామ పంచాయతీ కార్యదర్శులపై అధికారులు పని ఒత్తిడి తగ్గించాలని కోరుతూ శుక్రవారం ఎంపీడీఓ కార్యలయంలో ఎంపీడీఓ తహ్మతుద్దీన్‌కు పంచాయతీ కార్యదర్శుల సంఘం ఆధ్వర్యంలో వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. గత ఎనిమిది నెలలుగా అప్పులు చేసి సొంత డబ్బులు ఖర్చు చేసి పంచాయతీల్లో పనులు నిర్వహిస్తున్నామని వాపోయారు. నిధులు విడుదల చేసే వరకు తమపై పని ఒత్తిడి తగ్గించాలని కోరారు.



జమిలికి సహకరించండి

నారాయణపేట: ఆర్థిక వ్యవస్థ ప్రగతికి, దేశ హితం కోసం జమిలి ఎన్నికలకు విపక్షాలు, అన్ని వర్గాల ప్రజలు సహకరించాలని కేంద్ర ప్రభుత్వ మాజీ సహాయ న్యాయవాది జి.రఘువీర్‌యాదవ్ శుక్రవారం ఒక ప్రకటనలో కోరారు. రెండు దశాబ్దాలుగా అనేకసార్లు మన రాష్ట్రంలో ఎమ్మెల్యే, ఎంపీ, స్థానిక సంస్థల ఎన్నికలు వరుసగా వస్తుండడంతో ఖజానాపై ఆర్థిక భారం పడుతుందని, అభివృద్ధి కుంటుబడుతుందని ఆందోళన వ్యక్తం చేశారు. కాంగ్రెస్ నేతృత్వంలోని ఇండియా కూటమి పక్షాలు మొండి పట్టు వీడి జమిలికి మద్దతు పలకాలని హితవు పలికారు.

మండల కమిటీల ఎన్నిక



మద్దూరు: పీఆర్‌టీయూ టీఎస్ మండలాల నూతన కమిటీలను జిల్లా అధ్యక్షుడు నర్సింహారెడ్డి అధ్యక్షతన శుక్రవారం కొత్తపల్లి మండల కేంద్రంలో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. కొత్తపల్లి మండల అధ్యక్షుడిగా కె. శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శిగా భీమేష్, మద్దూరు మండల అధ్యక్షుడిగా బి.భాస్కర్, ప్రధాన కార్యదర్శిగా సూర్యప్రకాష్, గుండుమాల్ మండల అధ్యక్షుడిగా ప్రకాష్‌గౌడ్, ప్రధాన కార్యదర్శిగా అనంతయ్యను ఎన్నుకున్నారు.

తాగునీటి ఎద్దడికి పరిష్కారం



మాగనూర్: విద్యార్థుల దాహార్తి తీర్చి ఇచ్చిన మాట నెరవేర్చిన వ్యక్తి ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి అని కొత్తపల్లి కాంగ్రెస్ నాయకులు అన్నారు. గతంలో కొత్తపల్లి యూపీఎస్ పాఠశాల సందర్శన కోసం వచ్చిన ఎమ్మెల్యేను పాఠశాల ఉపాధ్యాయ బృందం, విద్యార్థులు పాఠశాలలో తాగునీటి ఎద్దడి గురించి ఆయన దృష్టికి తీసుకువెళ్లారు. అయితే పాఠశాల ఆవరణలో బోరు వేయించి విద్యార్థుల దాహార్తి తీరుస్తానని మాట ఇచ్చారని, ఇచ్చిన మాట ప్రకారమే పాఠశాలలో బోరు వేయించారని తెలిపారు. ఎమ్మెల్యేకు విద్యార్థులు, తల్లిదండ్రులు ఎల్లవేళలా రుణపడి ఉంటామన్నారు.

సాయిచంద్‌కు ఘన నివాళి



మక్తల్: రాష్ట్ర గిడ్డంగుల కార్పొరేషన్ మాజీ చైర్మన్, గాయకుడు సాయిచంద్ జయంతిని పురస్కరించుకొని శుక్రవారం పట్టణంలో ఆయన అభిమానులు ప్రభుత్వ ఆస్పత్రిలో రోగులకు పండ్లు, బ్రెడ్లు పంపిణీ చేశారు. అనంతరం సాయించద్ సేవలను గుర్తు చేశారు. కార్యక్రమంలో బండారి ఆనంద్, బండారి మల్లు, చెన్నప్ప, పవన్, శరణప్ప తదితరులు పాల్గొన్నారు.

వైద్యసేవలు విస్తృతం చేయాలి



వైద్య శిబిరాన్ని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే పర్ణికారెడ్డి

నారాయణపేట రూరల్: వైద్య సేవలు జిల్లాలోని ప్రతి పల్లెకు చేరాలని, ఉచిత వైద్య శిబిరాలను ఏర్పాటు చేసి మెరుగైన సేవలు అందించాలని ఎమ్మెల్యే డాక్టర్ చిట్టెం పర్ణికారెడ్డి డాక్టర్లకు సూచించారు. శుక్రవారం పట్టణంలోని పాతగంజ్లో యశోద కేర్ ఆస్పత్రి, లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఉచిత మెగా వైద్య శిబిరాన్ని ఆమె ప్రారంభించారు. ఈసందర్భంగా శిబిరానికి హాజరైన మహిళల బాగోగులు అడిగి తెలుసుకున్నారు. ఉచితంగా రక్త పరీక్షలతో పాటు స్కానింగ్ చేసి అవసరమైన వారికి మందులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వైద్యులు రవీందర్ల కావత్, ప్రీతి రెడ్డి, లయన్స్ క్లబ్ సభ్యులను ఎమ్మెల్యే అభినందించారు. కార్యక్రమంలో లయన్స్ క్లబ్ డిస్ట్రిక్ట్ మాజీ గవర్నర్ హరినారాయణ్ బట్టడ్, అధ్యక్షుడు రాఘవేందర్రెడ్డి, కార్యదర్శి బాలాజీ కాంబ్లే, కోశాధికారి మోహన్కుమార్, మొల్గాన్ జనార్దన్ తదితరులు పాల్గొన్నారు.

స్థానిక ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా..



మాట్లాడుతున్న కొండయ్య

కృష్ణా: త్వరలో జరగనున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో బీజేపీ అభ్యర్థుల గెలుపే లక్ష్యంగా ప్రతి కార్యకర్త పనిచేయాలని ఆ పార్టీ రాష్ట్ర నాయకుడు కొండయ్య పిలుపునిచ్చారు. శుక్రవారం మండలంలోని ఆలంపల్లిలో నిర్వహించిన సభ్యత్వ నమోదు కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ గత పార్లమెంట్ ఎన్నికల్లో కూడా బూత్‌స్థాయిలో పార్టీ పటిష్ఠంగా ఉండడం వల్లే ఎంపీ స్థానాన్ని కైవసం చేసుకున్నామని తెలిపారు. కార్యక్రమంలో నాయకులు బంగ్లా లక్ష్మీకాంత్‌రెడ్డి, సోమశేఖర్‌గౌడ్, మజ్జిగ సురేష్, విద్యాసాగర్, శ్రీనివాసులు, మన్మంతు, నర్సప్ప, రాఘవేంద్ర తదితరులు పాల్గొన్నారు.

మక్తల్: ప్రధాని నరేంద్రమోదీ ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించాలని బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు కొండయ్య అన్నారు. భారతీయ జనతా పార్టీ రాష్ట పిలుపు మేరకు మున్సిపాలిటీ పరిధిలోని దండు గ్రామంలో వైస్ చైర్‌పర్సన్ అఖిల ఆధ్వర్యంలో సభ్యత్వ నమోదు కార్యక్రమం చేపట్టారు. అనంతరం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ ప్రతి బూత్ నుంచి 250 మంది సభ్యత్వాలు చేయించాలన్నారు. కార్యక్రమంలో నియోజకవర్గ కన్వీనర్ కర్ని స్వామి, అర్బన్ అధ్యక్షుడు రాజశేఖర్‌రెడ్డి, సభ్యత్వ నమోదు ఇన్‌చార్జ్ ప్రసన్నరెడ్డి, ప్రతాప్‌రెడ్డి, కౌన్సిలర్ చీరాల సత్యనారాయణ, రాంరెడ్డి, నాగరాజు, నర్సింహ, 166 బూత్ అధ్యక్షుడు అశోక్, కృష్ణ, రాములు, రాము, బాల్‌రెడ్డి, కురిమిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

స్వర్ణోత్సవ సభను జయప్రదం చేద్దాం

నారాయణపేట రూరల్: ప్రగతి శీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం (పీడీఎస్‌యూ) ఏర్పడి 50 ఏళ్లు పూర్తి చేసుకున్న సందర్భంగా జిల్లా కేంద్రంలోని ఓ ఫంక్షన్ హాల్‌లో ఈనెల 27న నిర్వహించే స్వర్ణోత్సవ సభను జయప్రదం చేయాలని ఆ సంఘం జిల్లా సహాయ కార్యదర్శి వెంకటేష్ కోరారు. స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాలలో కరపత్రాలు విడదల చేసి ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో నాయకులు మహేష్, రాజు, రమేష్ నాయక్, అనిల్, తార, పార్వతి, స్వప్న, వెంకటేష్, నవీన్, గోవర్ధన్, నాగమ్మ, హారిక, విద్యార్థులు పాల్గొన్నారు.

మాగనూర్: పీడీఎస్‌యూ పోరుబాటలో 50 వసంతాల స్వర్ణోత్సవ సభ పోస్టర్‌ను మాగనూర్ ప్రభుత్వ జూనియర్ కళాశాల ఆవరణలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ.. విద్యార్థుల పోరు పతాక సమాజ చైతన్య దీపిక, సమరశీల పోరాటవేదిక, అవినీతిపై పోరాటం చేశామన్నారు. కార్యక్రమంలో నాయకులు వెంకటేష్, భాస్కర్, మల్లేష్, భూమనంద్, రమేష్, అని, పావని, నర్సమ్మ, రవి, రాము తదితరులు పాల్గొన్నారు.



ఘనంగా కుంకుమార్చన

ధన్వాడ: తిరుమల తిరుపతి దేవస్థానం ధర్మప్రచార పరిషత్ సారథ్యంలో శుక్రవారం మండల కేంద్రంలోని మార్కండేయస్వామి ఆలయంలో కుంకుమార్చన పూజలు నిర్వహించారు. జిల్లా ప్రోగ్రాం కోఆర్డినేటర్ ఉత్తరపల్లి రామాచారి 20 మంది మహిళలతో కుంకుమార్చన చేయించారు. ఈనెల 17వ తేదీ నుంచి టీటీడీ ధర్మ ప్రచార పరిషత్ కార్యక్రమాలు చేపట్టిందని తెలిపారు. కుంకుమార్చన యొక్క విశిష్టతను రామాచారి మహిళలకు వివరించారు. కార్యక్రమంలో ధార్మికోపన్యాసకులు రాములుగౌడ్, అంజనేయులు, శ్రీశైలం, మాజీ సర్పంచు అరుణశ్రీ, పూజారి లోకేష్, పద్మశాలి సంఘం అధ్యక్షుడు బాలరాజు, శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

భక్తిశ్రద్ధలతో మిలాద్-ఉన్-నబీ



మక్తల్‌లో..



ధన్వాడలో..

మక్తల్: మిలాద్ ఉన్ నబీ పండుగ సందర్భంగా పట్టణంలో శుక్రవారం సోంబాయి స్ట్రీట్ నుంచి రహిమానీయా కాలనీతో పాటు పురవీధుల గుండా ముస్లింలు భారీగా శోభాయాత్ర నిర్వహించారు. ర్యాలీలో అవాంఛనీయ ఘటనలు చోటుచేసుకోకుండా నారాయణపేట డీఎస్పీ లింగయ్య, మక్తల్ సీఐ చంద్రశేఖర్, ఎస్ఐ భాగ్యలక్ష్మీరెడ్డి పటిష్ఠ బందోబస్త్ ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో మైనార్టీ నాయకులు అబ్దుల్ రహిమాన్, అన్వర్ హుస్సేన్, రహీంపటేల్, ఫయాజ్, నూరోద్దీన్, జహీర్, జంషీర్, మంజూర్, ఇలాహి బుట్టు నయిమ్ తదితరులు పాల్గొన్నారు.

ధన్వాడ: మిలాద్‌ఉన్ నబీ పండుగను పురస్కరించుకొని శుక్రవారం మండల కేంద్రంలో ముస్లింలు గ్రామ పురవీధుల గుండా ర్యాలీ నిర్వహించారు. అనంతరం మజీద్ వద్ద అన్నదానం చేశారు. కాంగ్రెస్ మండల అధ్యక్షులు నరహరి, మార్కెట్ కమిటీ డైరెక్టర్లు రామచంద్రయ్య, లక్ష్మణ్‌గౌడ్ ముస్లింలకు పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు. ఎస్ఐ రమేష్ సిబ్బందితో శాంతిభద్రతలు పర్యవేక్షించారు. కార్యక్రమంలో ఇక్బాల్ ఖాన్, ఖయ్యూం, నూర్ అహ్మద్, ఇర్ఫాన్, నాసర్, తాజుద్దీన్, షాకీర్ హుస్సేన్, జలీల్‌పాషా, యూసుఫ్ తదితరులు పాల్గొన్నారు.

మద్దూరు: మహ్మమద్ ప్రవక్త జయంతిని పురస్కరించుకొని మద్దూరులో మిలాదున్ నబీ ర్యాలీని ముస్లిం శుక్రవారం నిర్వహించారు. మద్దూరు జామ మజీద్, అల్‌జుబేదా మజీద్‌ల కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో నమాజ్ ముగించుకొని మహ్మమద్ ప్రవక్త సూక్తులను ఆలపిస్తూ జామ మజీద్ నుంచి ర్యాలీని పాతబస్టాండ్, కొత్తబస్టాండ్, బ్యాంక్ చౌరస్తా మీదుగా కొనసాగింది. కార్యక్రమంలో ముస్లిం మత పెద్దలు షేక్‌అహ్మద్, రహీం, పీర్ అహ్మద్, ఖయ్యూం, హబీబ్, చాంద్‌పాషా, హుసేన్, మూసా, ఖదీర్, అతీక్ తదితరులు పాల్గొన్నారు.



మద్దూరులో మిలాదున్ నబీ ర్యాలీలో పాల్గొన్న ముస్లింలు